
Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:7(1), July: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd July 2023
Publication Date:30th July 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

DOI: http://ijmer.in.doi./2023/12.07.20
www.ijmer.in

# జానపద విజ్ఞానంలో తెలుగు భాష

*డా॥ రామావత్ కుసుమ కుమారి*
*అసిస్టెంట్ ప్రొఫెసర్ తెలుగు*
*డా॥వి.యస్.కృష్ణా గవర్నమెంట్ డిగ్రీ &పి.జి కాలేజి*
*కళాశాల(అటానమస్), విశాఖపట్టణం*
*చరవాణి-9963625639*

"ఆనందో బ్రహ్మ యటంచు ప్రాచదువు నంతర్బుద్ది నూహింర్చుద్ది నూహింపుమా" అని మను చరిత్రలో అల్లసాని వాని అల్లిక జిగిబిగి సమయం, సందర్భం ఏదైననూ ఆనంద మయం బ్రహ్మ బ్రహ్మమే ఆనందమయం అనునది మాత్రం ముఖ్యార్థం. "మానసో వికారో భావ:" అంటే మనస్సులో కల్గిన ఒకానొక పరివర్తనే వికారం. ఆ వికారమే భావం. అనాదిగా వస్తున్న ఆచారాలకు ఆయువు పట్టు జానపద సాహిత్యం. పుట్టుకతో పల్లె పట్టులే ఉనికి పట్టుగా గలవారు జానపదులు. తత్ సంబంధమైన సాహిత్యమే జానపద సాహిత్యం. ఆంగ్లములోని Folklore అను పదమునకు సమానార్ధకముగా తెలుగు నందు "జానపద విజ్ఞానము" అను మాటవాడబడుతున్నది. జనపదమనగా పల్లె, ఆ జనపదమునందు ఉండేవారే జానపదులు. వారికి సంబంధించిన జ్ఞాన విజ్ఞానమే జానపద విజ్ఞానము. ఈ విజ్ఞానములో వారికి సంబంధించిన వాఙ్మయమే కాక జానపద కళలు, భాష, నృత్యము, సంగీతము, నాటకము, పాటలు, ఆటలు, జానపద వైద్య విధానము, జానపదుల ఆచార వ్యవహారాలు, వారి యొక్క అలంకరణ వస్త్రాధారణ మొదలగునవన్నీ చేరును.


జానపద వాఙ్ఞయమున జానపద గేయములు, గేయ కథలు, సామెతలు, పొడుపు కథలు, గద్యాఖ్యానాలు, మెదలగునవి కలసి చేరును. పురాణం, ప్రబంధం మెదలగునవి శిష్ట సాహిత్య మార్గమునకు చెందినవి. ఇది నాగరికులలో పండిత లోకంలో పుట్టి ప్రచారం పొందుతాయి. కానీ జానపద సాహిత్యము ప్రజా సామాన్యములో పుట్టి వారిలో ప్రచారము పొంది జీవించును. ఇది జానపదుల మానసిక భావనా స్వరూపమును, సుఖదు:ఖములను, యధాతథంగా చిత్రించును.

"సంగీత సాహిత్యమపి సరస్వతో కుచద్వయమ్.

ఏకమాపాత మధురం అన్యదాలోచనామృతమ్" – అనే శ్లోకం అర్వాచీన జానపద గేయాలలోని ఆపాత మధురమైన సంగీతం ఆబాలగోపాలాన్నీ ఆకట్టుకొంటుంది. పండుగ పబ్బాలలోనో, పని పాటులందునో, కష్ట సుఖాలందునో సాంఘిక సంఘటనలను కలగాపులగం చేసి ఎదుటివారి హృదయాన్ని ద్రవీభూతల చేయునట్లు జానపదుల నోట ధారావాహికంగా వెలువడ్డ జానపద గేయాలు యత్కర్తృకాలో నిర్ధారించడం ఆవశ్యకం.

మొల్ల తన రామాయణంలో కవిత్వపు తీరుతెన్నులను గూర్చి

"తేనె సోక నోరు తీయన యగురీతి
తోడ నర్థ మెల్ల తోచకున్న
గూఢ శబ్దములను గూర్చిన కావ్యంబు
మూగ చెవిటి వారి ముచ్చటగును " అని 'తేటతెలుగులో' తెలియజేసింది.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:7(1), July: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd July 2023
Publication Date:30th July 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

DOI: http://ijmer.in.doi./2023/12.07.20
www.ijmer.in

చదువగానే అర్థ స్ఫురణ కావాలనీ పేర్కొన్నది. అంటే ఇతరుల వలన వినినను కన్ననూ, భావం, సుబోధం, సులభగ్రాహ్యం కావాలన్నది లాక్షణికుల మతం అదే జానపద సాహితీ గతం తెలుగు జానపద విజ్ఞానం సృజనాత్మకమైన వాఙ్మయం, హృదయములో హత్తుకొని పోయేదే కాకుండా భావమునకూ యదార్థమునకూ గల పల్లకి మోయును. పదాలు స్పష్టంగా వినిపించకపోయినా, ఆ పదాలుబుర్రకెక్కకపోయినా, అర్థంఅవగాహన కాకపోయినా తలఊపించే సొగసైన ధ్వని, లయబద్ధమైన పదగమనం ఈ సాహిత్యంలో గల ముఖ్యమైన ఆస్తిగా చెప్పుకోవచ్చు. " పుణ్యం కొద్దీ పురుషుడు దానం కొద్దీ బిడ్డలు " అని పెద్దల మాట. పుణ్యప్రదమైన వ్రతాలు, జపతాపాలు నోములు అర్చనలు, ప్రదక్షిణలు, తదనంతర దానాలు చేయడమనేది అప్పుడప్పుడు సామాజిక జీవన సరళిలో చూస్తుండడం కద్దు. భారతీయ సాహిత్యం ఇందుకు నిదర్శనం. "నోములు నోచినమ్మలు మనోరథముల్ తయివార " అని మను చరిత్రలో వరూధిని చేత అల్లసాని పెద్దన గారు నోముల ప్రాముఖ్యతను పలికించారు.

***జానపద సాహిత్యం – తులసి పాటలు.:***

ప్రాగ్దిశను అరుణోదయం కావడం తడవు ఇంటింటా తులసి కోటలు వద్ద తడి బట్టలతో మడిగట్టిన మగువలు దీపాలు,ధూపాల పరిమళం,కనుల పండుగ చేయు పూజా విధానం, దీనులకు విందు చేయు గేయగాన విధానం తులసి వీనుల మాతకు ఉదకం వడ్డించడం,పసుపు,కుంకుమ,పుష్పాలతో అర్చన చేయడం వంటి భక్తి ప్రవత్తులను గూర్చి తెలియజేయు ప్రక్రియ – తులసి పాట తనువున అణువణువు పులకరించేటట్లు తనుతాను మరచి తన భక్తి భరితహృదయాన్ని భగవదర్పితం చేయడం కనిపిస్తుంది. క్రమ పద్ధతిలో జరుగు తులసి పూజా కార్యక్రమంలో ఆనోట ఈనోట అక్కడక్కడా కొన్ని చక్కని గేయాలు నేటికీ వినబడుతున్నాయి. అందులో మచ్చుకు ఒక దాన్ని పరిశీలిద్దాం...

కుదుళ్ళ తులసికి గోవిందరాయ – ఉదక మొడ్డించితే గోవిందరాయ

| | | | |
|---|---|---|---|
| కూర్మాము తానాలు | ॥ | చేసివచ్చిన ఫలము | ॥ |
| మొక్కల్ల తులసికి | ॥ | ఉదకమొడ్డించితే | ॥ |
| ముఖలింగ తానాలు | ॥ | చేసివచ్చిన ఫలము | ॥ |
| ఆకుల్ల తులసికి | ॥ | ఉదక మొడ్డించితే | ॥ |
| అరసవిల్లి తానాలు | ॥ | చేసివచ్చిన ఫలము | ॥ |
| జంటల్ల తులసికి | ॥ | ఉదకమొడ్డించితే | ॥ |
| జగన్నాథ తానాలు | ॥ | చేసివచ్చిన ఫలము | ॥ |
| పువ్వల్ల తులసి | ॥ | ఉదకమొడ్డించితు | ॥ |
| పుణ్యగిరి తానాలు | ॥ | చేసివచ్చిన ఫలము | ॥ |
| కాశెల్లి తానాలు | ॥ | చేసివచ్చిన ఫలము | ॥ |
| పండిన తులసికి | ॥ | ఉదకమొడ్డించితే | ॥ |
| భువనమంతయు | ॥ | తిరిగివచ్చిన ఫలము | ॥ |

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:7(1), July: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd July 2023
Publication Date:30th July 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

DOI: http://ijmer.in.doi./2023/12.07.20
www.ijmer.in

పై గేయంలో అరసవిల్లి , శ్రీముఖలింగం, శ్రీకూర్మం, శ్రీకాకుళం జిల్లాలో ప్రసిద్ధి చెందిన క్షేత్రములు ప్రస్తావన కలదు. “ పుట్టుకుపోతే పుణ్యగిరి, దక్కకపోతే ధర్మవరం అను సామెత పుణ్యగిరి అనే క్షేత్రం వలననే వచ్చింది. అతిచిన్న మొక్క నుండి ఆకులు (దళాలు), జంటలు (కొమ్మలు) వేయడం, పుష్పించడం, కాయలు కాయడం ఫలించడం అంటే దినదినాభివృద్ధి కరమైనటువంటి ఎదుగుదలలో ఉదకం =అనగా నీళ్లు వేయడం వలన వచ్చు ఫలితాలు పై తులసి పాటలో ప్రస్ఫుటమగుతున్నాయి.“కోటలో తులసమ్మ కొలువున్న తీరు–కోరి కొలిచే వారి కొంగు బంగారం– ఇది భారతీయ సంస్కృతి ప్రవచించిన పరమసత్యం. పౌరాణికుల ద్వారా భక్తి సాహిత్యాన్ని తెలుసుకున్న జానపదులు ధన్యులు. తెలుసుకోవడమే కాక తమతరం నుండి తర్వాతి తరం వారికి ఇలా తరతరాలకు భక్తి భావనతో పాటు జానపద సాహిత్య సంపదను అందిస్తూ వస్తున్నారు. సర్వ సంపత్ ప్రధాత,పరమ పునీత అయిన తులసిమాతను పూజించడం జన్మధన్యత చేసుకోవడమే. పై గయాలలో తులసి మాహాత్మ్యాన్ని తేటతెల్లంగా వర్ణిస్తూ గోవింద రామనామాలను కూడా జోడించి గానం చేయడం గమనించదగినది.

గోప పరదచ్చినం (ప్రదక్షిణం) నీకిస్తినమ్మా. – గోవిందు సన్నిధి నాకియ్యుమమ్మా
ఒంటి పరదచ్చినం నీకిస్తినమ్మా – వైకుంఠ సన్నిధి నాకియ్యుమమ్మా
రెండు పరదచ్చినం నీకిస్తినమ్మా – నిండారు సంపదలు నాకియ్యవమ్మా
మూడు పరచ్చిదనం నీకిస్తినమ్మా - ముత్తునైదువ తనము నాకియ్యవమ్మా
నాల్గు పరదచ్చినం నీకిస్తినమ్మా – నవధాన్యరాశులను నాకియ్యవమ్మా
ఐదు పరదచ్చినం నీకిస్తినమ్మా – ఆయుసైదోతనము నాకియ్యవమ్మా
ఆరు పరదచ్చినం నీకిస్తినమ్మా – ఆత్త గల పుత్రున్ని నాకియ్యవమ్మా
ఏడు పరదచ్చినం నీకిస్తినమ్మా – వెన్నుని ఏకాంత సేవియ్యుమమ్మా
ఎమ్ది పరదచ్చినం నీకిస్తినమ్మా – యమునిచే బాధలు తప్పించుమమ్మా
తొమ్ది పరదచ్చినం నీకిస్తినమ్మా – తోడుతా కన్యలను తాడీయుమమ్మా
పదో పరదచ్చినం నీకిస్తినమ్మా – పద్మాక్షి నీసేవ మాకీయమమ్మా
వెధవలు పాడితే ఏకాశిమరణం – పుణ్యస్త్రీలు పాడితే పుత్రసంతానం
విష్ణుతులసి లక్ష్మితులసి – మాయింట వెలుగై వర్థిల్లుమమ్మా

తులసి మాతకు ప్రదక్షిణం చేస్తూ తమ కాంక్షలను నివేదిస్తారు. ఈ ప్రదక్షిణ గేయంలో భావ సౌందర్యం పరిపుష్టంగా కనిపిస్తుంది. ఒక్కో ప్రదక్షిణకు ఒక్కో కోరిక నెరవేర్చమని అభ్యర్థనం.

***జానపద సాహిత్యం – జోలపాట:***

ప్రసవానంతరం తొమ్మిది దినాల స్నానం తరువాత పిల్లల్ని ఉయ్యాల్లో వేయడం మన తెలుగు వారికి మొదట నుంచి వస్తున్న సంప్రదాయాల్లో ఒకటి. దీనినే బారసాల, బాలసారె అంటారు. ఈ సందర్భంలో అన్నమయ్య గారి గీతమైన “ జో అచ్యుతానంద జోజో ముకుంద, లాలి పరమానంద రామ గోవింద జోజో ” పాడడం పరిపాటి.అన్నమయ్యకు ముందే పోతన గారి జోలపాట ప్రస్తావన ఈ క్రింది రచనలో శ్రీకృష్ణుణ్ణి గమనించవచ్చు.

“జోజో కమలదళేక్షణ జోజో మృగరాజ మధ్య జోజో కృష్ణా
జోజో పల్లవ కరపద జోజో పూర్ణేందు వదన జోజో అనుచున్ ”

అందులో భాగంగా జానపదుల జోలపాటను ఒకసారి పరికిద్దాం.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:7(1), July: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd July 2023
Publication Date:30th July 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf
Cover Page
DOI: http://ijmer.in.doi./2023/12.07.20
www.ijmer.in

కొండపాట్లు! గట్టు కింద – కోనేరు నడుమ
పావన్న నినుగన్న – బండా చాటునగా
అన్నా! ఏడవకు లవగన్నా! ఏడవకు
అయ్యోజ్య బాలుడా! అయ్యా ఏడవకూ
ఇట్నుంచి ఊపుతే – ఇంద్రుణ్ణి చాయ
అట్నించి ఊపుతే – చంద్రుని చాయ
అన్నా! ఏడవకూలవుగన్నా! ఏడవకూ కుశవన్నా ఏడవకూ
నాయనమ్మా కంసల్యా వచ్చేను ఏడవకూ
నిను ఎత్తేను ఏడవకూ ఏడిస్తే నిన్నెవ్వరెత్తుకోరయ్యా
మేనత్త శాంతమ్మ వచ్చేను – ఏడవకు నిను ఎత్తేను ఏడవకూ.

***కప్పుకు మొక్కడం:***

ఆచారం ప్రకారం 9 గానీ,12గానీ దినాలనాడు స్నానం చేసి బిడ్డను ఊయల వేసిన తరువాత ఆనాటి సాయంత్రం కప్పుకు మొక్కు చెల్లిస్తారు. ముత్తయిదువులతో కలసి బాలింతరాలు పసుపు కుంకుమ, వడపప్పు, పల్లెంలో ఉంచుకొని చెరువుకు గానీ, బావి వద్దకు గానీ వెళతారు. మూడు పిడికిళ్ళ మట్టిగానీ, ఇసుక గానీ ఒడ్డుది తీసి నివేదిస్తారు. పేరంటానికి వచ్చిన ముత్తయిదువులను పసుపు కుంకాలతో అలంకరించి, దండం పెడతారు. వాళ్ళు దీవెనలతో మట్టి లేక ఇసుక ముద్దల్ని మరల గంగలో కలుపుతారు. దీన్నే కప్పుకు మొక్కడం అంటారు. అనంతపురం ప్రాంతంలో ' బావికి వెళ్ళడం ' అంటారు. కప్పుకు మొక్కే సమయంలో పాడే గేయం చూద్దాం.

అడవిలో అమ్మయ్యా – సుతుల మరిగన్నాది
కల్లులేని మునివాడు – కాపు ఉంచేనా
కప్పాకి మొక్కంగా – ఎల్లి (ల్లె) అమ్మయ్యా
ఎల్లీనాతో వాలా – కోతులున్నాయి
చెమకో పిల్లలుపట్టి – దాటుతున్నాయి
ఎల్లెల్లి వాతల్లి – తలెత్తిసూసి
కసురూగాయలుతినీ – కామరముచేతా
ఈ కోమ్మకోతూలే – ఆ కోమ్మ కనిదాటి
చెమక పిల్లలు జారి – దరి మీదపడితేనె
ఎవ్వరని సూతువె – ఎర్రి సీతమ్మ
యామాట విన్నాది – అప్పుడే సీతమ్మ
కోతికున్న బుద్ది – నాకు మరిలేదు
దరిమీద యాకుండ – దబ్బానెత్తేసి
ఉరికి తాప్పెరికి తా – మాలుకని వచ్చింది

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:7(1), July: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd July 2023
Publication Date:30th July 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf
Cover Page
DOI: http://ijmer.in.doi./2023/12.07.20
www.ijmer.in

| | | |
|---|---|---|
| తండ్రికీ చెప్పాక | – | బాలునెత్తిందీ |
| బాయి(వి) వద్ద కుమారి | – | యాతల్లి ఎల్లినాది |
| డాకించి యాతల్లి | – | కోకనాకిందీ |
| రాయికిందలి కప్ప | – | రాసమండోదరీ |
| చెంగు చెంగున దాటి | – | వొడ్డూ కొచ్చెనూ |
| దూసి దోసెడు పసుపు | – | తానైనా పూసింతీ |
| కల్ల కందానమౌన | – | కాటికే పెట్టేను |
| బొమ్మల కందానమైన | – | బొట్టు పెట్టేను |
| దరిమీద యాకుండ | – | ముడుకానినాది |
| ముడుకు మీదాకుండ | – | సిరుసానినాది ”. |

***జానపదం – జ్ఞానపథం :***

పురాతన సంస్కృతి నిలయాలు జానపద గేయాలు – పల్లె ప్రజలు సామాన్యంగా నిరక్షరాస్యులుగా ఉన్ననూ వారి జీవన సాఫల్యానికి కావలసిన చతుర్విధపురుషార్థాలకు సంబంధించిన పరిజ్ఞానాన్ని ప్రసాదించునవి జానపద గేయాలే. ఇది మన పురాణేతిహాసాలకు విస్తృత వ్యాఖ్యానాలు అనడం సమంజసము, సముచితంను,జానపద గేయాలను రక్షించుకోవడమే అంటే మన జాతీయ సంస్కృతిని, సంప్రదాయాల్ని, మన వ్యక్తిత్వాన్ని సంరక్షించుకోవడమే కాదు భారతదేశంలో ఉన్న అనేక వర్గాల, జాతుల, ప్రాంతాల సంస్కృతులను, అనగా ఆచారవ్యవహారాలను, సంప్రదాయాలను, ఆకలింపుచేసుకోవడం కూడా, జానపద గేయ సాహిత్యాన్ని ఒకసారి మనసుపెట్టి పరికించిన, పరిశీలించిన అవి భక్తి,భుక్తి,రక్తి,శక్తి,ముక్తి దాయకాలని ˇ చెప్పకతప్పదు.

జానపద గేయాలలో జానపదులు కష్ట సుఖాలు, మంచి చెడ్డలు, ఉత్సాహ ఉద్రేకాలు, ఆవేదనా,ఆనందాలు ఉపదేశాదేశాలు, ప్రేమాభిమానాలు చిత్రింపబడి చిరమైన, స్థిరమైన యశోభాసితాలుగా గోచరిస్తాయి. జానపద గేయాలు కేవలం జనపదాలలో ఉన్న జీవనానికి కాక శాశ్వతమైన, సహజ సుందరమైన, మధురమనోవిజ్ఞమైన సహజీవనం, సాహిత్యం, నైతిక, ఆధ్యాత్మిక విలువలకు సర్వవిధాల ఆలంబనాలు, ఆయా జాతులను, వర్గాలను, కులాలను, ఒక త్రాటిపై నడిపించి ఆశలతో, ఆశయాలతో అనుసంధానం చేకూర్చి ఆత్మ శాంతినే కాదు విశ్వశాంతిని తత్ద్వారా వసుదైక సమాజ స్థాపనకు జానపదాలు కారణాలవడం సత్యదూరం కాదంటారు విజ్ఞులు. జానపదుల మన: పలకాలపై చెరగని ముద్రవేసిన సన్నివేశాలు చిలవల పలవలతో చిత్ర విచిత్రాలుగ నిబద్ధమై కథలుగా, సర్వేసర్వత్ర సర్వ గాథలుగా వ్యాప్తం కావడమే సరికదా వాటి తలపు విడిపోని ఆరుణారుణ కిరణాలు, సంధ్యా రాగాలు, తటిల్లతలు, మేఘమాలికలు, పరవళ్లు తొక్కిన నదీనదాలు, జలపాతాలు పక్షుల కిలకిల రవాలు, వివిధ రకాల గీతాలు, సంగీతాలాపాలు, వానజల్లు, తడిసేటళ్లు మిరుమిట్లు గొలిపూ అందమైన పడతుల కళ్లు, అచ్చమైన, స్వచ్ఛమైన, తెలుగుదనం, తెగువదనంతో తొణికిసలాడేటట్లు వారి ధ్యాసలో,బాసలో, యాసలో సనాతన వాసన ప్రస్ఫుటంగా స్ఫురించేట్లు జానపద గేయాల్లో గోచరిస్తాయి

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:7(1), July: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd July 2023
Publication Date:30th July 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

DOI: http://ijmer.in.doi./2023/12.07.20
www.ijmer.in

*ముగింపు:*

ప్రపంచ దేశాల నాగరికత అనాది కాలం నుండి నేటి వరకూ గల తీరు తెన్నులను ఒకసారి దృష్టి పెట్టి పరిశీలించినచో ప్రస్తుతం ఉన్న నాగరికత ఒకనాటి అనాగరికత స్థితి నుండియే అంచెలంచెలుగా అభివృద్ధి చెంది నేటికిలా రూపుదిద్దుకొంటుందనడం సత్య సమ్మతం. అలాగే భాషా సాహితీచరిత్రలు కూడా అంచెలంచెలుగా అభివృద్ధి చెందినవే. పామరులు అనగా విద్యాగంధం, నాగరికత బంధం లేని ప్రాంతాలలో ఉన్న జనసముదాయం. వీరినే జానపదులని వేదకాలం నుండి పిలవడం జరిగింది. జానపదుల భావాలను,రాగరూపంలో అందించు సాహిత్యమే జానపద సాహిత్యం. కనుక పల్లె పదాలే ఉనికి పట్టుగా ఉన్నవారు జానపదులు వారికి చెందిన నాగరికత, జానపద సాహిత్యం అని రూఢి అర్థాన్ని పొందింది.

అనాగరికత నుండి నాగరికత, జానపద సాహిత్యం నుండి గ్రాంధికం లేక ప్రౌఢ సాహిత్యం రూపు దాల్చాయనడం వివాదం లేని విషయం. తెలుగు ప్రజల జీవన సర్వస్వం జానపద గేయాలలో వాటిని నిక్షిప్తం చేసి పరిరక్షించుకోవడమూ వాటిని విశ్లేషించడమూ మన తెలుగు వారి సంస్కృతి సంప్రదాయాల పేరిట దాచబడిన విజ్ఞానాన్ని వివరంగా తెలుసుకోవడమన్నమాట. తెలుగులో వెలుగులు విరజిమ్ముతున్న జానపదాలు జనపదాలలో నివసించు జానపదుల నోట్లోపుట్టి ,ఆ నోట నుండి ఈ నోటి వరకూ సాగి సర్వవ్యాపకమవడం గమనించదగ్గ విషయం. భాష అనునది అలవోకగా,చాలా సులభతరంగా పాడుకోవడానికి వీలుగా ఉండేదై జానపదుల జీవన గమనంలో చిరస్థాయిని అందుకున్నది. ఈ విధంగా జానపదులు వాడే మాటల్లో , పలుకబడుల్లో,సామెతలలో,పొడుపు కథలలో ఈ విధంగా జానపద సాహిత్యమంతటా భాష అనునది ఎంతో సౌమ్యతను కల్గి ఉందని మనం నిస్సంకోచంగా చెప్పుకోవచ్చు.

**ఆధారగ్రంథాలు*:***

*1. జానపద సాహిత్య సంపద– గుత్తి నరసింహులు*

*2. తెలుగు జానపద గేయగాథలు– తెలుగు అకాడమి*

*3. ఉచిత గురుకుల్ ఎడ్యుకేషన్ అనువర్తనం*

*4. సమగ్ర ఆంధ్ర సాహిత్యం– 4వ సంపుటం –సి. నా. రె.*